ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆలేరు బైపాస్‌లో కలిసిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

ఆలేరు టౌన్, ఫిబ్రవరి 13 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జనగామ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో గురువారం ఆలేరు బైపాస్ సమీపంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి కలిశారు. బీఆర్ఎస్ శ్రేణులకు కవిత అభివాదం చేశారు. పార్టీ కోసం కష్ట పడ్డవారికి సముచిత స్థానం కల్పిస్తామని, మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ అని ఈ సందర్భంగా కవిత తెలిపారు. కవితను కలిసిన వారిలో ఆలేరు స్థానిక బీఆర్ఎస్ నాయకులు మొరిగాడి వెంకటేశ్, పంతం కృష్ణ, పత్తి వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నిరసన



రఘునాథపురంలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు

రాజాపేట ఫిబ్రవరి 13 : మండలంలోని రఘునాథ్‌పురం జడ్పీ పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సీడబ్ల్యూఎస్ఎన్ టీచర్స్‌కు పరికరాలు సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.వంశీధర్, నెమిల భరత్‌కుమార్, ఝాన్సీరాణి, సంధ్యారాణి, ధనలక్ష్మి, స్వరూప, వెంకటయ్య, నర్సిరెడ్డి, శ్రావణి, అమృత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు పాల్పడితే చర్యలు

మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

● డీఆర్‌డీఓ నాగిరెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, కూలీలకు పారదర్శకంగా పనులు కల్పించాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన 15వ సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై సమీక్షించి మాట్లాడారు. మండలంలో 34 గ్రామాల్లో రూ, 5కోట్ల మేర చేపట్టిన పనుల్లో జరిగిన పలు అవినీతికి సంబంధించి ఏపీఓ, కంప్యూటర్ ఆపరేటర్, ఈసీలతో పాటు 20మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, 15మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు అందజేశారు. ఏపీఓకు రూ, 6వేలు, ఈసీకి రూ, 4వేలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ, 3,700, 15మంది పంచాయతీ కార్యదర్శులకు రూ.4వేలు రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, ఎంపీడీఓ సీహెచ్, శ్రీనివాస్ రావు, అసిసెట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, డీఆర్‌పీ బాలు తదితరులున్నారు.

హామీలు అమలయ్యే వరకూ బీఆర్ఎస్ పోరాటం

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్‌గౌడ్

● బీఆర్ఎస్ మాజీ ఆలేరు పట్టణాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్

ఆలేరు టౌన్, ఫిబ్రవరి 13 : బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం బీఆర్ఎస్ పార్టీ పోరాట ఫలితమేనని ఆలేరు మాజీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేశ్ గౌడ్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన కులగణన సర్వే లోప భూయిష్టంగా ఉన్నదన్నారు. బీఆర్ఎస్ పోరాటంతో మరోసారి కుల గణన సర్వే చేయించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే ఇప్పుడు నట్టేట ముంచిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారని, మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. సమావేశంలో మాజీ ఆర్టీఐ మెంబర్ పంతం కృష్ణ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేశ్, జింకల రామకృష్ణ, బీఆర్ఎస్ యూత్ నాయకులు పూల శ్రవణ్, టింకు, ఎండీ ఫయాజ్, గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నర్సింహులు, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు తదితరుల పాల్గొన్నారు.

కార్యకర్తలపై బీర్ల కక్ష సాధింపు చర్యలు

● మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి

మోటకొండూర్, ఫిబ్రవరి 13 : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, మండల కేంద్రంలోని పార్టీ గ్రామ కమిటీని మధ్యంతరంగా తొలగించి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం పని చేయడమే కాకుండా బీర్ల ఐలయ్య గెలుపులో కూడా తమ పాత్ర, కృషి ఎంతో ఉందని.. కానీ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత వారి వ్యవహార శైలి పూర్తిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తన బంధువర్గానికి, కొత్తగా పార్టీలో చేరిన వారికి మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. గ్రామ కమిటీలు నియమించి కనీసం రెండు సంవత్సరాలు కూడా కాకుండానే మధ్యంతరంగా రద్దు చేయడం సరికాదని, రాష్ట్రంలో ఎక్కడా లేని కమిటీల రద్దు కేవలం మోటకొండూర్ మండలంలోనే ఉండటం ఏంటని ప్రశ్నించారు. నిర్ణయాన్ని మార్చుకుని కమిటీలను యథావిధిగా కొనసాగించాలని, ఇలాగే వ్యవహరిస్తే స్థానిక ఎన్నికల్లో పార్టీకి తీవ్ర నష్టం వస్తుందని చెప్పారు. గతంలో యువజన కాంగ్రెస్ ఎన్నికల్లోనూ కొత్తగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మద్దతు తెలుపగా వారు ఓటమి చవిచూశారని గుర్తు చేశారు.

జబీనాకు ఉపాధ్యాయుల నివాళి

ఉపాధ్యాయురాలు జబీనాకు నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మోత్కూరు, ఫిబ్రవరి 13: మోత్కూరు మండలంలోని దాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేసి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎండీ జబీనా మృతి తీరని లోటని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వెంకటాచారి అన్నారు. పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో గురువారం ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ వృత్తిలో అందించిన సేవలను కొనియాడారు. మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు దర్శనం వెంకన్న, అన్నారం సత్తయ్య, గుండాల మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, దడిపల్లి శ్రీనివాస్, తొర్ర ఉప్పలయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు భాస్కరాచారి, సుబ్రహ్మణ్యశర్మ, బ్రహ్మచారి పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

●రాష్ట్రంలో రాక్షస పాలన

●బీఆర్ఎస్ నాయకులు చింతల, గిర్కటి



చౌటుప్పల్ : కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న గుత్తా బాల్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 : రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతున్నదని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో గురువారం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో గ్రామానికి చెందిన గుత్తా బాల్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఆనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయడం లేదన్నారు. రుణమాఫీ అరకొరగా చేసి దులుపుకున్నారని, రైతు భరోసా పూర్తి స్థాయిలో అందడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడా ఇవ్వడం లేదని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలతో బీఆర్ఎస్‌కు ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందని చెప్పారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం ఆ గ్రామ కార్యకర్తల సమక్షంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ కన్వీనర్‌గా సమిరెడ్డి జనార్దన్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు చిన్నం బాలరాజు, మెట్టు మహేశ్ రెడ్డి, ఆల్మాస్ పేట కృష్ణయ్య, కొర్పొరి లింగయ్య, దొడ్డి శ్రీశైలం, నీళ్ల శేఖర్, బోదాసు వెంకటయ్య, గంగాదేవి రమేశ్, లింగస్వామి, శంకర్, రంగనాథ్, గణేశ్, సందీప్, ఐలేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

బీబీనగర్ : మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, మాజీ రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి సమక్షంలో గురువారం వడకల శివ గౌడ్, రాందాస్, బాలరాం బీబీనగర్‌కు చెందిన కాసుల మహేశ్ గౌడ్ గులాబీ కండువాలు కప్పుకొన్నారు. ఈ సందర్భంగా రాచమల్ల శ్రీనివాసులు, బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ప్రజల ఆదరణ పెరుగుతున్నదని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గురుకంటి బాలచందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు గూదె శ్రీశైలం, సోమారం శంకర్, ప్రభాకర్, జంగయ్య, శివుడు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొన్న కాంగ్రెస్ నాయకులు

గుండె పోటుతో ఉపాధి హామీ కూలీ మృతి

శ్యామల లింగమ్మ (ఫైల్)

రామన్నపేట, ఫిబ్రవరి13: పని ప్రదేశంలోనే గుండె పోటుతో ఉపాధి హామీ కూలీ మృతి చెందిన సంఘటన రామన్నపేట పట్టణ కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన శ్యామల లింగమ్మ(55) అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలో పనికి వెళ్లింది. మధ్యాహ్న సమయంలో పని ప్రదేశంలో పడిపోయింది. దీంతో సహచర కూలీలు గమనించి ఫీల్డ్ అసిస్టెంట్‌కు తెలుపగా 108 వాహనంలో రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

బిట్ల పవన్(ఫైల్)

రాజాపేట, ఫిబ్రవరి 13 : అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తాళలేక యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని రఘునాథపురంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివాల ప్రకారం గ్రామానికి చెందిన బిట్ల రమేశ్ గ్రామంలో అద్దెకు తీసుకొని హోటల్ నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతని పెద్ద కుమారుడు బిట్ల పవన్ (25) అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ అనిల్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎప్పుడు కూలేనో..!

ఎస్సీ హాస్టల్‌లో ప్రమాదకరంగా ఎండిన చెట్టు

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి13 : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో పూర్తిగా ఎండిపోయిన ఓ చెట్టు కూలి పోవడానికి సిద్ధంగా ఉన్నది. అది ఎప్పుడు కూలి మీద పడుతుందోనని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రతి రోజూ వసతి గృహం ఆవరణలోనే విద్యార్థులు కూర్చోవడంతోపాటు ఆటపాటలతో గడుపుతారు. ఎండిన చెట్టును వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

కూలడానికి సిద్ధంగా ఉన్న ఎండిపోయిన చెట్టు

'కల్లుగీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలి'



బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌తో బొలగాని జయరాములు, రమణ

మోటకొండూర్, ఫిబ్రవరి 13 : రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురై మృతి చెందిన, వికలాంగులైన కుటుంబాలకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ, ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, వెంకటనర్సయ్య కోరారు. హైదరాబాదులోని బీసీ సంక్షేమ భవన్‌లో గురువారం నూతి శ్రీకాంత్‌ను వానే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వృత్తిరీత్య ప్రమాదానికి గురై మృతి చెందిన, వికలాంగులైన వారికి టాడి కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహాయం కొనసాగించాలని కోరారు.

చేనేత సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అనంత కుమార్ మిశ్రా

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 13 : చేనేత సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని సహకార భారతి ఆలిండియా అధ్యక్షుడు అనంతకుమార్‌మిశ్రా కోరారు. పట్టణ కేంద్రంలోని కర్నాటి ఫంక్షన్ హాల్‌లో సహకార భారతి ఆల్ ఇండియా చేనేత విభాగం ఆధ్వర్యంలో గురువారం చేనేత సమస్యలపై జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు దిశా నిర్దేశం చేశారు. భవిష్యత్తు తరాల కోసం చేనేత సమస్యలపై కార్మికులు ఢిల్లీకి వెళ్లి విన్నవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, జిల్లా చేనేత నాయకుడు చిక్క కృష్ణ, గంజి బసవలింగం, బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహిత్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేశ్, జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, మాజీ సర్పంచ్ నోముల గణేశ్, నాయకులు ఏలె భిక్షపతి, రుద్ర శ్రీశైలం, రుద్ర చెన్నకేశవులు, కడవెరు శేఖర్, ఏలె శ్రీనివాస్, గోలనుకొండ ప్రభాకర్, రచ్చ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే పదిలో మంచి ఫలితాలు : ఎంఈఓ

మాట్లాడుతున్న మహదేవరెడ్డి

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి13 : ప్రణాళికాబద్ధంగా చదివితేనే పదో తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తారని మండల విద్యాధికారి కొత్త మహదేవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. పరీక్షల వేళ విద్యార్థులను పలు సమస్యలు వెంటాడుతుంటాయని, భయం ప్రధాన శత్రువై ధైర్యాన్ని కోల్పోయే విధంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. విద్యార్థులందరూ... ఏకాగ్రతతో మానసిక ఒత్తిడిని దరి చేయకుండా కేవలం చదువు మీదనే దృష్టి సారించాలని చెప్పారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో టీవీలు, ఫోన్‌లకు దూరంగా ఉండడంతోపాటు ప్రతి రోజూ తెల్లవారుజామున చదువాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఎక్కువ మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి తేకుండా ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రోత్సహించాలని తెలిపారు.

స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శిగా దశరథరెడ్డి

ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 13 : స్కూల్ గేమ్స్, జిల్లా కమిటీ సమావేశం గురువారం భవనగిరిలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు (ఎం)కు చెందిన, భువనగిరి మండలంలోని చందుపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న కందడి దశరథరెడ్డి స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దశరథరెడ్డిని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణతోపాటు జిల్లా, మండలంలోని, పీడీలు, పీఈటీలు, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పాతగుట్టలో బ్రహ్మోత్సవాలు పరిపూర్ణం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా కలశ తీర్థం తీసుకొస్తున్న ప్రధానార్చకుడు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు తదితరులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి13 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి అనుబంధ ఆలయమైన పాతగుట్టలో వారంరోజులుగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు గురువారం జరిగిన అష్టోత్తర శతఘటాభిషేకంతో పరిపూర్ణమయ్యాయి. ఆగమశాస్త్రానుసారంగా వేదమంత్ర పఠనాలతో అష్టోత్తర శతఘటాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో 108 కలశాల్లో పంచామృతాలు, పవిత్ర తీర్థ జలాలు, సుగంధ ఫల రసాలు, నారికేళ జలాలను అభిమంత్రించి పవిత్ర ద్రవ్యాలతో, తీర్థరాజములతో కల్యాణోత్సవ మూర్తులను, మూలవరులను అభిషేకించారు. జీవనదుల నుంచి తెప్పించిన జలాలతో శ్రీవారికి సుమారు నాలుగు గంటల పాటు అభిషేకం చేశారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొన్న పారాయణికులను సన్మానించారు. ఈ వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు, డీఈఓ దోర్బల భాస్కర్‌శర్మ, ఆలయ ప్రధానార్చకుడు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు, యాజ్ఞికులు, ఉప ప్రధానార్చకులు, పారాయణందారులు, వేద పండితులు పాల్గొన్నారు.

ఎండిన చెరువు ...రైతుల దిగాలు

రాజాపేట మండంలోని మల్లెగూడెంలో ఎండిన చెరువులో దిగాలుగా కూర్చున్న రైతన్నలు

రాజాపేట, ఫిబ్రవరి 13 : మండలంలోని మల్లెగూడెం చెరువు గత పదేండ్లుగా జలకళతో నిండుకుండలా ఉండి సాగుకు ఢోకా లేకుండేది. అలాంటి చెరువు నేడు చుక్క నీరు లేక ఎండిపోయింది. భూగర్భ జలాలు అడుగంటి ఆయకట్టు కింద ఉన్న బోర్లు, బావులు వట్టిపోయాయి. దాంతో సాగు అంతంత మాత్రమే కొనసాగుతున్నది. రాజాపేట మండలంలోని పుట్టగూడెం గిరిజన తండా రైతులు గురువారం నీళ్లు లేక నెరైలువారిన చెరువును చూసి దిగాలు చెందారు. గప్పట్లో ఎట్లుండే ఇప్పుడు ఎట్లయిపాయే అని ఆవేదన చెందారు.

ఆంక్షలు లేకుండా ట్రిప్ట్ పథకాన్ని కొనసాగించాలి

భూదాన్‌పోచంపల్లిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 13 : చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ట్రిప్ట్ పథకంలో లంక్షలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు గురువారం భూదాన్‌పోచంపల్లిలో ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జియో ట్యాగ్ కలిగిన వ్యక్తితో పాటు ఇద్దరికి స్కీమ్‌లో డబ్బు జమ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జియో ట్యాగ్ కలిగి ఉన్న వ్యక్తితో పాటు మరొకరికే అవకాశం కల్పిస్తున్నదని చెప్పారు. ప్రతి రెండు నెలలకోసారి ఎంక్వయిరీ అంటూ కార్మికులను భయాందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నల్ల లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండు ప్రవీణ్, సిద్దుల ప్రభాకర్, వనం భాస్కర్, సామల విజయ్, కర్నాటి సుమన్, గుజ్జ లక్ష్మీనారాయణ, బహుజన సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత భూషణ్ పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి అరెస్ట్

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రాజేశ్ చంద్ర

ఆలేరు టౌన్, ఫిబ్రవరి 13 : ఆలేరు పట్టణంలోని తునికి మణెమ్మ వృద్ధురాలిని హత్య చేసి నగలు, నగదు అపహరించుకుపోయిన సంఘటనలో పుల్లెంగుల శంకర్ అనే వ్యక్తిని గురువారం అరెస్ట్ చేశామని యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ ఎం. రాజేశ్‌చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరులో ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ హత్య కేసు దర్యాప్తు అధికారిగా యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఎం.కొండల్‌రావును నియమించి నిఘూ పెట్టామని చెప్పారు. ఏసీపీ పి. రమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో కొండల్‌రావు బృందం గురువారం ఆలేరు శివారులో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో జనగామ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న 100 కేయూవీ కారును తనిఖీ చేయగా అందులో బంగారు పుస్తెలతాడు కన్పించగా డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారన్నారు. అతని నుంచి కారు, రూ.5,720 నగదును స్వాధీన పర్చుకున్నారని తెలిపారు. నిందితుడి నుంచి మొత్తం రూ,2,05,720 విలువైన వస్తువులను స్వాధీనం చేస్తుకున్నట్లు చెప్పారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన నిందితుడు శంకర్ గతంలో జనగామలోని కిరాణా దుకాణంలో చోరీకి పాల్పడిన కేసులో జైలు శిక్షను అనుభవించి వచ్చాడన్నారు. 12 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులను రాచకొండ సీపీ అభినందించారని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 13 : మండలములోని పెద్దగూడెం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ పది లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను నాయకులు పకీరు నర్సిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫకీరు మల్లారెడ్డి, పంచాయతీ సెక్రటరీ అరుణ, నాయకులు కందాడి యాదిరెడ్డి, గట్టు రామ్‌రెడ్డి, మన్నె ప్రభాకర్‌రెడ్డి, కాసుల మల్లేశ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ముసాయిదాపై సమావేశం

మోటకొండూర్, ఫిబ్రవరి 13: మండలంలో ఉన్న 39 పోలింగ్ స్టేషన్ల ముసాయిదాపై మండల ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీఓ ఇందిర గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ స్టేషన్ ముసాయిదాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆయా పార్టీల నాయకులను కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బొట్ల యాదయ్య, గాదెగాని మాణిక్యం, తండ కృష్ణ, అనంతుల న